TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్



WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354



హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-125 | పేజీలు:-4 | గురువారం 16 - 04 - 2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM


## అడ్డంగా నరుకుతామన్న ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శ్రీధర్ బాబు వివరణ



- కార్యకర్తలను బెదిరిస్తే అడ్డంగా నరుకుతామన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
- కార్యకర్తలకు ధైర్యం చెప్పేందుకే అలా మాట్లాడారన్న శ్రీధర్ బాబు
- చట్టాన్ని అతిక్రమించే ఉద్దేశం ఎవరికీ లేదని వ్యాఖ్య

రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ - మిగతా 2 లో

## నియోజకవర్గాల పునర్విభజన విషయంలో

# బీజేపీ కుట్రలు చేస్తోంది

- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం
- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శ
- దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం





రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి

## తెలంగాణలో మండుతున్న ఎండలు

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 9 నుంచి భానుడి భగభగ
- గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత



తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో

## నన్ను కూడా ఇరికించాలని చాలా ట్రై చేశారు

### వాళ్ల వల్ల కాలేదు: జగ్గారెడ్డి



రేవంత్ రెడ్డిపై బీజేపీ నేతల వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్ బీజేపీ నేతల వ్యాఖ్యలకు విలువ లేదని మండిపాటు అన్యాయాన్ని ప్రశ్నిస్తున్న సీఎంను టార్గెట్ చేస్తున్నారని ఆగ్రహం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ

## టీటీడీ లో ఖాళీ గోనె సంచుల సేకరణకు ఈ టెండర్ల ఆహ్వానం..!



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మరో కీలక టెండర్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. శ్రీవారి ఆలయం మరియు అనుబంధ దేవాలయాలలో వినియోగించిన ఖాళీ గోనె సంచుల సేకరణకు సంబంధించి ఆసక్తి గల వ్యక్తులు, సంస్థల నుండి ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది వ్యాపార అవకాశాల కోసం ఎదురుచూస్తున్న వారికి మంచి అవకాశం కావడం విశేషం. ఈ టెండర్ 2026 ఏప్రిల్ 1 నుండి 2027 మార్చి 31 వరకు అమల్లో ఉండగా, ఈ కాలంలో ఆలయాల్లో వినియోగించిన గోనె సంచుల సేకరణ బాధ్యత టెండర్ ద్వారా ఎంపికైన వారికి అప్పగించబడుతుంది. పెద్ద ఎత్తున వినియోగం ఉండే తిరుమల ఆలయాల్లో ఈ టెండర్‌కు మంచి ప్రాధాన్యం ఉంది. టెండర్ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుంది. పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలి. ఇందుకోసం రూ.75,000/- మొత్తాన్ని ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (జువీణ)గా చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుల సమర్పణకు - మిగతా 2 లో

## కూతురిని గుర్తుచేసుకుని సింగర్ చిత్ర భావోద్వేగం

- గుండెను పిండేసేలా పోస్ట్
- దివంగత కుమార్తెను గుర్తుచేసుకుని సింగర్ చిత్ర భావోద్వేగ పోస్ట్
- 'మళ్లీ కలిసే వరకు నా గుండెల్లోనే ఉంటావు' అంటూ కుమార్తె ఫొటో షేర్ చేసిన గాయని
- చిత్ర ఏకైక కుమార్తె నందన 2011లో దుబాయ్‌లో ప్రమాదవశాత్తు మరణం
- సంగీతం, ఆధ్యాత్మికతతో ఆ బాధ నుంచి కోలుకున్నానని వెల్లడి
- వ్యక్తిగత విషాదం ఉన్నా సంగీత ప్రస్థానాన్ని కొనసాగించిన చిత్ర



ప్రముఖ నేపథ్య గాయని కె.ఎస్. చిత్ర తన దివంగత కుమార్తెను గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియాలో పంచుకున్న ఒక పోస్ట్ అందరినీ కదిలిస్తోంది. కుమార్తె నందన అందమైన ఫొటోను షేర్ చేస్తూ ఆమె పెట్టిన భావోద్వేగ సందేశం అభిమానుల హృదయాలను బరువెక్కిస్తోంది. "నువ్వు ఇప్పుడు - మిగతా 2 లో

# ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం

- దెహ్రాదూన్? పర్యటనలో ప్రధాని మోదీ
- ఢిల్లీ, దెహ్రాదూన్ ఎకనామిక్ కారిడార్ ప్రారంభం
- హరిద్వార్‌లో జరగనున్న కుంభమేళా సందర్భంగా ఉత్తరాఖండ్‌ను శుభ్రంగా ఉంచాలని పిలుపు





డాక్టర్ బీఆర్అంబేద్కర్ ఆశయాల మేరకు రాజ్యాంగ గౌరవాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత దేశవ్యాప్తంగా రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలించిందని కొనియాడారు.

## ఇరాన్ అమెరికా యుద్ధం ఎఫెక్ట్, భారత్ సహా వివిధ దేశాల్లో పేదరికంలోకి 88 లక్షలమంది



- పశ్చిమాసియా యుద్ధం ప్రభావం భారత్‌పై ఉంటుందని ఐక్యరాజ్యసమితి నివేదిక
- భారత్‌లో 25 లక్షల మంది పేదరికంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరిక
- ఈ యుద్ధం ప్రభావం చైనాపై కూడా ఉంటుందని వెల్లడి

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావం భారతదేశంపై పడుతోంది. ఈ యుద్ధం కారణంగా దేశంలోని 25 లక్షల మంది ప్రజలు పేదరికంలో - మిగతా 2 లో



## షారుఖ్ ఖాన్ డైలాగ్ తో అమెరికాకు ఇరాన్ వార్నింగ్

### వీడియో ఇదిగో!

- ★ ఇరాన్ నౌకా దళాన్ని నాశనం చేశామని ట్రంప్ ప్రకటన
- ★ జస్ట్ ట్రైలర్ మాత్రమే చూశారు.. సినిమా ముందుందన్న ఇరాన్
- ★ పిక్చర్ అభి బాకీ హై అంటూ తమ యుద్ధ నౌకల వీడియో రిలీజ్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇరాన్ సినిమా స్టైల్‌లో గట్టి కౌంటర్ ఇచ్చింది. తమ దాడుల్లో ఇరాన్ నౌకాదళం దాదాపు అంతమైపోయిందన్న ట్రంప్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ సినిమాలోని 'పిక్చర్ అభీ బాకీ హై' (అసలు సినిమా ముందుంది) అనే డైలాగ్‌తో హెచ్చరికలు జారీ చేసింది. సోమవారం డొనాల్డ్ ట్రంప్ సోషల్ - మిగతా 2 లో

## క్వాంటం రంగంలో ఏపీ సరికొత్త అధ్యాయం



- దేశంలోనే తొలి రిఫరెన్స్ ఫెసిలిటీ ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- అమరావతిలో క్వాంటం నవశకం
- తొలి టెస్ట్ బెడ్స్‌ను ప్రారంభించిన చంద్రబాబు
- ఎస్ఆర్ఎం వర్సిటీ, మేధా టవర్స్‌లో రెండు టెస్ట్ బెడ్స్ ఏర్పాటు
- క్వాంటం హార్డ్‌వేర్‌ను పరీక్షించి, సర్టిఫై చేసే సామర్థ్యం సాధించిన ఏపీ
- ఈ సదుపాయం కలిగిన తొలి రాష్ట్రంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్

క్వాంటం టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశంలోనే తొలిసారిగా - మిగతా 2 లో

## దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర



- జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- ప్రత్యేక అవసరాలు గల 21 మంది విద్యార్థుల ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్ర ప్రారంభం
- దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమం
- ఉండవల్లిలో యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- కసి, పట్టుదలే మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని విద్యార్థులకు ఉద్బోధ
- సమాజంలో మార్పు కోసం ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్న మంత్రి

కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఎదురయ్యే సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని - మిగతా 2 లో

## ఏపీలో డీలిమిటేషన్ పై

# విస్తృత చర్చ..

- పెరిగే స్థానాలతో ఏ రాజకీయపార్టీకి లాభిస్తాయి?
- ఆంధ్రప్రదేశ్ లో రాజకీయంగా భౌగోళిక మార్పులు చోటుచేసుకోబోతున్నాయి.
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో చట్టసభల్లో సీట్ల సంఖ్యపెరగబోతున్నాయి.
- దీంతో ఎవరు లాభపడబోతున్నారే విషయా.నికొస్తే..
- అలాగే లోక్ సభ నియోజకవర్గాలు 25 నుంచి 38కి పెరిగనున్నాయి

2026లో తలపెట్టబోతున్న జనగణన, మహిళా రిజర్వేషన్లతోపాటు అసెంబ్లీ నియోజకవర్గాలు, లోక్ సభ నియోజకవర్గాలు గణనీయంగా పెరగబోతున్నాయి. ఏపీలో డీలిమిటేషన్ పై విస్తృత చర్చ.. పెరిగే స్థానాలతో ఏ





రాజకీయపార్టీకి లాభిస్తాయి? కేంద్ర ప్రభుత్వం ఈనెల 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి రెడీ అవుతుంది. ఈ సమావేశాల్లోనే నియోజకవర్గాల పునర్విభజనతో పాటు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఆమోదం తెలపనుంది. డీలిమిటేషన్ తర్వాత

# అడ్డంగా నరుకుతామన్న ఎమ్మెల్యే

**మొదటిపేజీ తరువాయి** – ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారం రేపాయి. మంథనిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే "అడ్డంగా నరుకుతాం" అంటూ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈ వివాదంపై స్పందిస్తూ వివరణ ఇచ్చారు. రాజ్ ఠాకూర్ శాంతిని కోరుకునే వ్యక్తి అని, ప్రస్తుతం కాంగ్రెస్ కార్యకర్తలను చాలా మంది బెదిరిస్తుండటంతో వారికి ధైర్యం చెప్పే క్రమంలోనే ఆయన ఆవేశంగా మాట్లాడారని మంత్రి సమర్థించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కార్యకర్తలు తమ బాధలు చెప్పుకున్నప్పుడు వారిలో భరోసా నింపేందుకు అలా స్పందించాల్సి వచ్చిందని తెలిపారు. శాంతికి విఘాతం కలిగించే ఆలోచనలు ఎవరు చేసినా తమ ప్రభుత్వం ఖండిస్తుందని, చట్టాన్ని అతిక్రమించే ఉద్దేశం ఎవరికీ లేదని మంత్రి స్పష్టం చేశారు.

**అసలేం జరిగిందంటే?..**

మంథనిలో జరిగిన ఒక సమావేశంలో రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. "మంథనిలో ప్రతిరోజూ శ్రీధర్ బాబు ఉండకపోవచ్చు. కానీ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే మేము 2 గంటల్లో ఇక్కడికి వస్తాం. ఎవరైనా అడ్డంగా మాట్లాడితే వారిని అడ్డంగా నరుకుతాం" అని వ్యాఖ్యానించారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి హింసాత్మక వ్యాఖ్యలు చేయడం సరికాదంటూ విపక్షాలు మండిపడుతున్నాయి.

# తెలంగాణలో మండుతున్న ఎండలు

**మొదటిపేజీ తరువాయి** – ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్, వనపర్తి, కొమురంభీమ్ తదితర జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో బుధవారం వడగాలులు వీచే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి ఉత్తర, దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత 41 నుంచి 44 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి ఎండల తీవ్రత మరింత ఎక్కువ కానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

# నన్ను కూడా ఇరికించాలని చాలా ట్రై చేశారు

**మొదటిపేజీ తరువాయి** – నేతలు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఘాటుగా స్పందించారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ నేతల ఆరోపణలకు ఎలాంటి విలువ లేదని కొట్టిపారేశారు.నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణకు జరిగే అన్యాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, అది జీర్ణించుకోలేకనే బీజేపీ నేతలు ఆయన్ని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న భూ దందాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. గతంలో తనపై కూడా ఇలాంటి ఆరోపణలు చేశారని, అయితే ఎలాంటి ఆధారాలు చూపించేకపోయారని ఎద్దేవా చేశారు. ఆ తర్వాత కూడా తనను ఎక్కడో ఒకచోట ఇరికించాలని తెగ ట్రై చేశారని... కానీ, సాధ్యం కాకపోవడంతో చాలా నిరాశ చెందారని అన్నారు. సమస్యల ప్రాతిపదికన చర్చించకుండా కేవలం బురదజల్లడమే లక్ష్యంగా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని, ఇది సరికాదని ఆయన హితవు పలికారు. రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం రాష్ట్ర ప్రయోజనాల కోసమని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు అండగా ఉంటాయని జగ్గారెడ్డి పునరుద్ఘాటించారు.

# టీటీడీ లో ఖాళీ గోనె సంచుల సేకరణకు ఈ-టెండర్ల ఆహ్వానం..!

చివరి తేదీ ఏప్రిల్ 22 సాయంత్రం 5 గంటలుగా నిర్ణయించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ గడువును తప్పకుండా గమనించి ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలనుకునే వారు టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ-కొనుగోలు పోర్టల్‌ను సందర్శించవచ్చు. అదనంగా, తిరుపతిలోని మార్కెటింగ్ విభాగం జనరల్ మేనేజర్ (వేలం) కార్యాలయాన్ని కార్యాలయ సమయాల్లో సంప్రదించే అవకాశం కూడా ఉంది. మరిన్ని వివరాల కోసం 0877-2264429 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. తిరుమల వంటి ప్రముఖ ధార్మిక క్షేత్రంలో వచ్చే ఈ టెండర్.. చిన్న వ్యాపారాల నుంచి పెద్ద సంస్థల వరకు అందరికీ ఒక మంచి అవకాశంగా మారే అవకాశం ఉంది. సమయాన్ని వృథా చేయకుండా దరఖాస్తు చేసి ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అధికారులు పిలుపునిస్తున్నారు.

# క్వాంటం రంగంలో ఏపీ సరికొత్త అధ్యాయం

**మొదటిపేజీ తరువాయి** – క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీని ఏర్పాటు చేసిన రాష్ట్రంగా ఏపీ ఘనత సాధించింది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదుపాయాలను మంగళవారం ప్రారంభించారు. ఈ ఆవిష్కరణతో క్వాంటం రంగంలో రాష్ట్రం కీలక ముందడుగు వేసినట్లయింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన '1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ'తో పాటు, గన్నవరంలోని మేధా టవర్స్‌లో ఉన్న '1క్యూ క్వాంటం ఫెసిలిటీ'ని సీఎం ప్రారంభించారు. ఈ రెండు కేంద్రాలు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించే టెస్ట్ బెడ్స్‌గా పనిచేస్తాయి. మైనస్ 273 డిగ్రీల సెల్సియస్ అత్యంత శీతల ఉష్ణోగ్రత వద్ద పనిచేసేలా వీటిని రూపొందించారు. ఈ కొత్త సదుపాయాలతో అమరావతి క్వాంటం వ్యాలీకి ఇప్పుడు క్వాంటం కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను పరీక్షించి, సర్టిఫై చేసే సామర్థ్యం లభించింది. క్వాంటం కంప్యూటర్ పరికరాలు తయారుచేసే కంపెనీలకు, పరిశోధకులకు, విద్యార్థులకు, నిపుణులకు ఈ టెస్ట్ బెడ్స్ ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్, డీఎస్టీ ప్రతినిధులు, వివిధ క్వాంటం కంపెనీల అధిపతులు, ఐఐటీ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు.

# కూతురిని గుర్తుచేసుకుని సింగర్ చిత్ర భావోద్వేగం..

**మొదటిపేజీ తరువాయి** – మాతో లేవన్న వాస్తవం ఎప్పటికీ బాధ కలిగిస్తూనే ఉంటుంది. కానీ, మనం మళ్లీ కలిసేంత వరకు నువ్వు ఎప్పటికీ నా గుండెల్లోనే ఉంటావు'' అని చిత్ర తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కుమార్తె మరణించి ఏళ్లు గడుస్తున్నా, ఆ వేదన తనను ఇంకా వెంటాడుతూనే ఉందని ఈ పోస్ట్ ద్వారా ఆమె పంచుకున్నారు. విజయ్ శంకర్‌తో వివాహమైన చాలా సంవత్సరాల తర్వాత 2002లో చిత్రకు నందన జన్మించింది. ఈ తీవ్ర విషాదం నుంచి కోలుకోవడానికి తనకు సంగీతం, ఆధ్యాత్మికత ఎంతగానో సహాయపడ్డాయని చిత్ర గతంలో చాలాసార్లు చెప్పారు. వ్యక్తిగత జీవితంలో ఇంతటి వేదన ఉన్నప్పటికీ, ఆమె తన వృత్తిని ఏనాడూ నిర్లక్ష్యం చేయలేదు. నాలుగు దశాబ్దాల కెరీర్‌లో తెలుగు, తమిళం సహా పలు భాషల్లో 25,000కు పైగా పాటలు పాడి 'దక్షిణ భారత నైటింగేల్'గా పేరుపొందారు. పద్మభూషణ్‌తో పాటు ఎన్నో జాతీయ అవార్డులను ఆమె అందుకున్నారు.

# ఇరాన్ అమెరికా యుద్ధం ఎఫెక్ట్, భారత్ సహా వివిధ దేశాల్లో పేదరికంలోకి 88 లక్షలమంది

**మొదటిపేజీ తరువాయి** – కూరుకుపోయే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. పశ్చిమాసియాలో సంక్షోభం నేపథ్యంలో ఇప్పటికే చమురు ధరలు భారీగా పెరిగాయి. పలు దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. ఈ సంక్షోభం భారత్ పైనా తీవ్ర ప్రభావం చూపనుందని ఐక్యరాజ్యసమితి తాజాగా తెలిపింది. 'పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు.. ఆసియా, పసిఫిక్‌లో మానవ అభివృద్ధిపై ప్రభావాలు' పేరుతో ఐక్యరాజ్యసమితి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఓ నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ప్రకారం యుద్ధ ప్రభావం ఆసియా, పసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధిని తగ్గిస్తుంది. ప్రజల జీవనోపాధిపై ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఈ యుద్ధం ప్రభావం భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, ఫిలిప్పీన్స్‌తో సహా అనేక దేశాల్లో ఆహార భద్రత ఒత్తిళ్లు తీవ్రమవుతాయని హెచ్చరించింది. యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే భారతదేశంలో యూరియా నిల్వలు తగ్గిపోతాయని తెలిపింది. హార్మూజ్ జలసంధి పరిసరాల్లో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా భారత్‌లో వైద్య పరికరాలకు సంబంధించిన ముడి పదార్థాల ధరలు యాభై శాతం పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. మెడిసిన్స్ ధరలు ఇప్పటికే పది నుంచి పదిహేను శాతం పెరిగిన విషయాన్ని గుర్తు చేసింది.

# షారుఖ్ ఖాన్ డైలాగ్ తో అమెరికాకు ఇరాన్ వార్నింగ్..

**మొదటిపేజీ తరువాయి** – మీడియాలో స్పందిస్తూ, ఇరాన్ నౌకాదళం పూర్తిగా కనుమరుగైపోయిందని ప్రకటించారు. అమెరికా దళాలు ఇప్పటికే 158 ఇరాన్ నౌకలను సముద్రంలో ముంచివేశాయని పేర్కొన్నారు. కేవలం కొన్ని ఫాస్ట్ అటాక్ షిప్స్ మాత్రమే మిగిలి ఉన్నాయని, వాటిని తాము పెద్ద ముప్పుగా పరిగణించడం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ ఆరోపణలను తిప్పికొడుతూ ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ ఒక వీడియోను విడుదల చేసింది. తమ వేగవంతమైన క్షిపణి బోట్లను 'పర్షియన్ గల్ఫ్ ఎర్ర తేనెటీగలు'గా అభివర్ణిస్తూ, అవి ఇప్పుడే వార్మప్ అవుతున్నాయని తెలిపింది. హార్మూజ్ జలసంధిపై తమకే పూర్తి పట్టు ఉందని ఇరాన్ స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో అమెరికా యుద్ధ నౌకలు, ఇరాన్ మిస్సైల్ బోట్ల మధ్య మాటల యుద్ధం, సైనిక ఉద్రిక్తతలు తార స్థాయికి చేరాయి.

# ఆర్టికల్ 370 రద్దు తర్వాత పూర్తిగా అమల్లోకి రాజ్యాంగం

**మొదటిపేజీ తరువాయి** – మంగళవారం ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 'ఈ రోజు అంబేద్కర్ జయంతి. ఆయనకు నేను హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నా. అంబేద్కర్ సామాజిక న్యాయానికి జీవితాంతం పోరాడారు. అదే దిశగా ప్రభుత్వం పనిచేస్తోంది. మౌలిక వసతులు, పరిశ్రమల అభివృద్ధి ద్వారా సమగ్ర ప్రగతి సాధ్యం అవుతుంది. ఆర్టికల్370 రద్దు తర్వాత రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చింది. మావోయిస్టు ప్రభావిత జిల్లాలు కూడా ఇప్పుడు రాజ్యాంగబద్ధంగా పనిచేస్తున్నాయి. ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని మన రాజ్యాంగం మన నుంచి ఆశిస్తోంది. ఉత్తరాఖండ్ దీనిని ముందుకు తీసుకువెళ్లి దేశానికి ఒక మార్గాన్ని చూపింది' అని ప్రధాని మోదీ తెలిపారు.

**'2029 నుంచే అమలు కావాలి'**

నాలుగు దశాబ్దాల నిరీక్షణ తర్వాత పార్లమెంట్? నారీశక్తి వందన్ అదినియం ఆమోదించిందని ప్రధాని మోదీ తెలిపారు. 'మన సోదరీమణులు, అడబిడ్డల సంక్షేమం, రక్షణ, ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం అనేది డబుల్ సర్కార్ అత్యధిక ప్రాధాన్యాల్లో ఒకటి. శాసనసభలు, లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అన్ని పార్టీలు ముందుకొచ్చి ఈ గొప్ప బిల్లుకు మద్దతు ఇచ్చాయి. మహిళలకు లభించిన ఈ హక్కు అమల్లో జాప్యం జరగడానికి వీల్లేదు. 2029లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయి. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతూ ఉంటాయి. 2029 నుంచే ఈ రిజర్వేషన్లు అమలు కావాలి. ఇది దేశంలో ప్రతీ సోదరి, ఆడవిడ్డ కోరిక. మాతృశక్తి ఆకాంక్షను గౌరవిస్తూ ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చర్చలు జరుగుతాయి. మహిళలకు సంబంధించిన ఈ పనిని అన్ని పార్టీలు కలిసి ఏకాభిప్రాయంతో పూర్తి చేయాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**దేవభూమిని శుభ్రంగా ఉంచండి : ప్రధాని మోదీ**

హరిద్వార్‌లో జరగబోయే కుంభమేళాను వైభవోపేతంగా, దివ్యంగా, పరిశుభ్రంగా నిర్వహించాలని కూడా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ప్లాస్టిక్ సీసాల కుప్పలు, చెత్తా చెదారం దేవభూమి పవిత్రతకు హాని కలిగిస్తున్నాయి. అందువల్ల, మన పుణ్యక్షేత్రాలైన దేవభూమి ప్రదేశాలను పరిశుభ్రంగా, అందంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. వచ్చే ఏడాది హరిద్వార్‌లో కుంభమేళా కూడా జరగనుంది. ఈ విశ్వాస సంగమాన్ని దివ్యంగా, వైభవంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు మనం అన్ని విధాలా కృషి చేయాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**'ఏడాది పొడవునా టూరిజం అవసరం'**

ఉత్తరాఖండ్?లో 12 నెలల పర్యటకం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని ప్రధాని తెలిపారు. ముఖ్యంగా శీతాకాలంలో కూడా పర్యటకులను ఆకర్షించేలా రాష్ట్రం ముందుకు వస్తోందని చెప్పారు. వింటర్ టూరిజం, వింటర్ స్పోర్ట్స్, డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు ఉత్తరాఖండ్ ప్రముఖ కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రధాని తన 2023 పర్యటనలో కైలాస్, ఓం పర్వత్ సందర్శించిన విషయాన్ని గుర్తుచేశారు. అప్పటి నుంచి యాత్రికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. స్థానికులకు ఉపాధి అవకాశాలను పెంచిందని తెలిపారు. ఉత్తరాఖండ్ సహజ అందాలను, పవిత్రతను కాపాడితేనే పర్యటకం దీర్ఘకాలంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్ వల్ల ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం ఆరు గంటల నుంచి సుమారు 3 గంటలకు తగ్గనుంది. 213 కిలోమీటర్ల పొడవైన 6 వరుసల ఎకనామిక్ కారిడార్‌ను 12వేల కోట్లతో నిర్మించారు. మొదట సహారన్‌పూర్‌లో ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా నిర్మించిన ఎలివేటెడ్ సెక్షన్‌లో వన్యప్రాణుల కారిడార్‌ను ప్రధాని పరిశీలించారు. సహారన్‌పూర్, డెహ్రాడూన్ వీధుల్లో రోడ్ షో నిర్వహించారు.డెహ్రాడూన్ సమీపంలోని మా దత్ కాళీ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది

**మొదటిపేజీ తరువాయి** – రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రసంగించారు.

**దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం :** పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని విమర్శించారు. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నామని అన్నారు. గత సర్కారు పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పేదలకు నాణ్యమైన విద్య కోసం :** సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ, అంబేద్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారని కొనియాడారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారని, బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని, పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని వెల్లడించారు.

**తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతామన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర : కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేద్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు. "గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నాం. వెనుక నుంచి గోతులు తవ్వేవారిని మీరే ఏదో ఒకటి చేయకపోతే నష్టం జరుగుతుంది. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోంది"– రేవంత్ రెడ్డి, సీఎం

# ఏపీలో డీలిమిటేషన్ పై విస్తృత చర్చ..

**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్ లో ఎన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయి? లోక్ సభ సీట్లు ఎన్ని పెరగవచ్చు? నియోజకవర్గాల పునర్విభజనలో ఎలాంటి మార్పులు చోటుచేసుకోబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ స్వరూపంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. 175 అసెంబ్లీ స్థానాలు 269కి పెరగబోతున్నాయి. అలాగే లోక్ సభ నియోజకవర్గాలు 25 నుంచి 38కి పెరిగనున్నాయి. . పునర్విభజన వల్ల రాష్ట్రంలో ఏకంగా 88 అసెంబ్లీ స్థానాలు పెరగడం వల్ల యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, మహిళలకు చట్టసభల్లో మరింత ప్రాతినిధ్యం పెరుగుతుంది. కొత్త నాయకత్వం అభివృద్ధి చెందుతుంది. చదువుకున్న యువత రాజకీయాల్లోకి వచ్చేందుకు ఈ పరిణామం దోహదం చేస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ప్రయోజనాల కోసం ఇష్టారాజ్యంగా నియోజకవర్గాలను పునర్విభజించారని ఆరోపణలున్నాయి. వాటిని చక్కదిద్దేందుకు, ఓటర్ల సంఖ్య పరంగా రాష్ట్రంలో ప్రస్తుతం కొన్ని నియోజకవర్గాల మధ్య ఉన్న వ్యత్యాసాల్ని సరిదిద్దేందుకు, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు, చట్టసభల్లో మహిళలు, యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీల ప్రాతినిధ్యం పెరిగేందుకు పునర్విభజన దోహదం చేస్తుంది. నియోజకవర్గాల పరిధి తగ్గడం వల్ల పాలనాపరంగా సౌలభ్యం ఉంటుంది. మంత్రివర్గం సంఖ్య కూడా పెరుగుతుంది. వివిధ వర్గాల రాజకీయ ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు పార్టీలకు వెసులుబాటు లభిస్తుంది. అందుకే రాజకీయాలకు అతీతంగా పార్టీలన్నీ పునర్విభజన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనతో మహిళా రిజర్వేషన్ చట్టం అమలు వల్ల మహిళలకు చట్టసభల్లో విశేష ప్రాతినిధ్యం లభిస్తుంది. ప్రస్తుతం శాసనసభలో 175 మందిలో 22 మంది మాత్రమే మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో మహిళలకు అధికారికంగా 33 శాతం రిజర్వేషన్ లభిస్తుంది. అంటే 88 మంది మహిళా ప్రతినిధులు దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందనే విషయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూటమి పక్షాల సమావేశంలో వెల్లడించారు. దీంతో దేశంలో ఉత్తరాదిన స్థానాలను పెంచుకుని, దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గిస్తారనే అపోహలతో విపక్షాలు పోరాటానికి సిద్ధమవుతున్నాయని సమాచారం. 2011 నాటి జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల వారీగా అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని సంకేతాలిచ్చారు. దీంతో ఉన్న అసెంబ్లీ, లోక్ సభ స్థానాల్లో 50శాతం మేర అదనంగా పెరుగుతాయని రాజకీయ పక్షాలు భావిస్తున్నాయి. నియోజకవర్గాల సంఖ్య పెంపు కంటే ముందే మహిళా రిజర్వేషన్ చట్టం, డీలిమిటేషన్ చట్టాలకు సవరణలు ప్రతిపాదిస్తూ ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు తీసుకురాబోతున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి చకచకా సీట్ల పెంపు కార్యక్రమం పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలు చేయనుంది. ఆంధ్రప్రదేశ్ లో నియోజకవర్గాల పునర్విభజనతో విశేష ప్రయోజనాలున్నాయిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. జనసేన ముఖ్యనేతలతో సమావేశమైన ఆయన నియోజకవర్గాల పునర్విభజన నిర్ణయాన్ని స్వాగతించారు. పార్టీ నాయకులు నిత్యం ప్రజలతో ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భవిష్యత్తులో జరిగే నియోజకవర్గాల పునర్విభజనతో జనసేన పార్టీనాయకులు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేయాలన్నారు. డీ లిమిటేషన్ ప్రక్రియతో పెరిగే అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన బలపడాలనే సంకేతాలిచ్చారు. ఏపీలో పెరగబోతున్న కొత్త అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాజకీయపార్టీలకు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చేవారికి ప్రయోజనకరంగా ఉండబోతున్నాయి. మహిళా రిజర్వేషన్లతో పెరిగే స్థానాల్లోనూ మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఉండబోతోంది. దీంతో రాజకీయాల్లోకి మహిళాలోకం కీలక పాత్ర పోషించే అవకాశాలు వెతుక్కొస్తున్నాయి. ప్రజలతో సన్నిహిత సంబంధాలతో ఉన్న మహిళా నేతలకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందనే భరోసా లభిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో పెరగనున్న అసెంబ్లీ నియోజకవర్గాలు, లోక్ సభ నియోజవర్గాలు ఏరాజకీయ పార్టీకి వరంగా మారుతుందోననే చర్చ విస్తృతంగా సాగుతోంది.

# దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల 21 మంది దివ్యాంగ విద్యార్థుల బృందం చేపట్టనున్న నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి లోకేశ్ మంగళవారం ఉండవల్లిలోని తన నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులతో ఇలాంటి సాహసయాత్ర నిర్వహించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ నెల ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు 16 రోజుల పాటు ఈ సాహసయాత్ర కొనసాగనుంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 21 మంది విద్యార్థులు (8 మంది బాలికలతో సహా) ఈ బృందంలో ఉన్నారు. వీరంతా సముద్ర మట్టానికి 5,364 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించనున్నారు. ఏప్రిల్ 15న మధ్యాహ్నం ఈ బృందం నేపాల్ రాజధాని ఖాట్మండూకు చేరుకొని, అక్కడి నుంచి తమ యాత్రను ప్రారంభిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై ముఖాముఖి నిర్వహించారు. వారిలో స్ఫూర్తి నింపుతూ, "ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులుగా మీరు ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు వెళ్లడం చాలా ఆసక్తిగా, గర్వంగా ఉంది. సాధారణ వ్యక్తులలో లేని కృషి, పట్టుదల మీలో ఉన్నాయి. జీవితంలో మీరు ఎన్నో అవమానాలు, మాటలు ఎదుర్కొని ఉంటారు. వాటన్నింటినీ అధిగమించి ఈ స్థాయికి రావడం అభినందనీయం. మనలో ఉన్న కసి, పట్టుదలే మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి" అని అన్నారు. "మీలాంటి వారిని ప్రోత్సహిస్తే సమాజంలో కూడా గొప్ప మార్పు వస్తుంది. ఈ కార్యక్రమాన్ని నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. మా కుటుంబంలో కూడా ఒకరు మాట తడబాటుతో ఇబ్బంది పడ్డారు. ఎంతోమంది ఎగతాళి చేశారు. దేవుడు ప్రతి కుటుంబానికి ఒక పరీక్ష పెడతాడు, దానిని జయించే శక్తిని కూడా ఇస్తాడు. ఆ శక్తి మీ అందరిలో ఉంది. ప్రభుత్వం మీకు






అండగా ఉంటుంది. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి. సమాజం మిమ్మల్ని గౌరవించేలా, సొంత పిల్లల్లా చూసుకునేలా మీరు ఎదగాలి" అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. "ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారు చెప్పినట్టు 'అమ్మకు చెప్పలేని పని చేయవద్దు' అనే మాటను జీవితాంతం గుర్తుంచుకోండి. నా జీవితంలో కూడా ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు ఎంతో సాయం చేశారు. అదేవిధంగా మీరు కూడా సమాజానికి తిరిగి సేవ చేయాలి. కనీసం 10 మందికి సాయపడాలి. మిమ్మల్ని చిన్నచూపు చూడాలంటే భయపడేలా మీ కృషితో, పట్టుదలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని మంత్రి ఉద్బోధించారు.ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య, దివ్యాంగుల ప్రోత్సాహం, అభ్యసన ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను అభినందించి, వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
గురువారం 16 - 04 - 2026

## వైభవపేతంగా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ శోభాయాత్ర



**నిజం న్యూస్ శేర్లింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15:** ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరుడు రాజు ఆధ్వర్యంలో ఎల్లమ్మబండలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ శోభాయాత్ర వైభవ్వేతంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి శోభాయాత్రను ముఖ్య అతిథిగా విచ్చేసిన ్రూజ చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి రాజ్యాంగ సవరణలను విశ్లేషించి మన దేశానికి రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి భారతదేశ యువతకు ఆదర్శంగా ఉన్నారని ఆయన ఆశయాలను కొనసాగించే దిశగా యువతరం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎల్లమ్మ బండ యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## గ్రామీణ పేదలకు ఐదు రూపాయలకే భోజనం!




**నిజం న్యూస్ అమరావతి:ఏప్రిల్ 15:** పట్టణాల్లో రోజు లక్షల మంది పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ ఇప్పుడు గ్రామీణ ప్రాంతా ల్లోనూ అందుబాటులోకి రానున్నాయి,ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు,అమరావతితో పాటు.. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 62 అన్న క్యాంటీన్లను సీఎం చంద్రబాబు, ఈరోజు వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. పేదలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఈ అన్న క్యాంటీన్లను ప్రభు త్వం అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం విదితమే కాగా.. ఇప్పటి వరకు సిటీలు, పట్టణాలకు పరిమితమైన ఈ అన్న క్యాంటీన్లు.. ఇప్పుడు గ్రామాల్లో కూడా అందు బాటులోకి వస్తున్నాయి.. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో సీఎం చంద్ర బాబు అమరావతికి చేరు కోనున్నారు. అనంతరం అక్కడి అన్న క్యాంటీన్‌ను సందర్శించి పేదలతో కలిసి భోజనం చేయనున్నారు.

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు ఏమాత్రం సరికాదు..!



**ఏప్రిల్ 15 నిజం న్యూస్:** ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి..ఉన్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్..!లినిజం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 15 ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది.. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను అందరూ గౌరవించాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

## వివేకానంద నగర్ లైబ్రరీలో లీడర్స్ మజ్జిగ పంపిణీ చేసిన సొసైటీ



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15:** ఎండాకాలం మండే ఎండలకు లైబ్రరీకి చదువుకోవడానికి వచ్చే పాఠకులకు చల్లదనం కొరకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు వివేకానంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి సూర్య ప్రకాష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బుధవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ సంగీత నగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సొసైటీ కార్యదర్శి సూర్యప్రశారావు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైబ్రరీకి వచ్చే పాటకులకు ఎండ తీవ్రత తగ్గించడానికి చల్లగా ఉండడానికి సొసైటీ మరియు లయన్స్ క్లబ్ సైముక్త ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, విజయభాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులుగా నియమించ బడిన నారా లోకేష్ కి శు భాకాంక్షలు తెలిపిన పెద్ది హేమలత కిషోర్





**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15:** "జాతీయ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు గా నియమింపబడిన తెలుగుదేశం పార్టీ నవశక నాయకుడు నారా లోకేష్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు." మీ మార్గనిర్ధేశంలో పార్టీ మరింత పటిష్టంగా నిలబడుతుందని విశ్వసిస్తూ...కార్యకర్తల అభిలాషని మన్నించి నారా లోకేష్ కి జాతీయ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పదోన్నతి కల్పించినందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు తెలియజేశారు. అలానే తెలంగాణ శాఖ నుండి బక్కని నరసింహులు - పోలిట్ బ్యూరో సభ్యులు, అరవింద్ కుమార్ గౌడ్ - పోలిట్ బ్యూరో సభ్యులు, కంభంపాటి రామ్మోహనరావు - తెలంగాణ రాష్ట్ర పరిశీలకులు. జాతీయపార్టీ ఉపాధ్యక్షులు, తిరునగరి జ్యోత్స్న - జాతీయపార్టీ అధికార ప్రతినిధి, నన్నూరి నర్సిరెడ్డి - ఋణ మెంబర్ , జాతీయపార్టీ అధికార ప్రతినిధి గా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసిన పెద్ది హేమలత కిషోర్.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన కూన శ్రీనివాస్ గౌడ్ కి ఘన సన్మానం



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, ఏప్రిల్ 15:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ కి ఈరోజు నివాసంలో వారి సన్నిహితులు పూలమాలలతో, శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెమూరి రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, చిట్టిబాబు శ్రీనివాస్, బాలప్ప శ్రీనివాస్ రెడ్డి శ్రీరాములు రమేష్ గౌడ్, వెంకటేష్ ( జర్నలిస్ట్) పాల్గొన్నారు..

## మహానగరాన్ని జల్లెడ పట్టి మైనర్ బాలికను కాపాడిన, గద్వాల్ పోలీస్ బృందం





గద్వాల **ఏప్రిల్ 15 నిజం న్యూస్:** పోలీసింగ్ అంటే కేవలం టెక్నాలజీ కాదు... అది నిబద్ధత, పట్టుదల, బాధ్యత. ఈ సత్యాన్ని మరోసారి ఘనంగా నిరూపించారు గద్వాల్ పోలీసులు. ఎలాంటి టెక్నికల్ ఎవిడెన్స్ లేకుండా, గద్వాల పట్టణంలో మాయమైన మైనర్ బాలికను మహానగరమైన హైదరాబాద్‌లో క్షేమంగా గుర్తించి రక్షించడం జరిగింది. గత గురువారం (09-04-2026) గద్వాల్ పట్టణంలో ఇంటిలో తల్లి మాటలకు అలిగిన కూతురు (ఒక మైనర్ బాలిక) ఇంటిని వదిలి వెళ్లిపోవడం, తల్లిదండ్రులు ఆవేదనతో పోలీసులను ఆశ్రయించడం --- ఇదే ఈ కేసుకు ప్రారంభం. కానీ అక్కడినుంచి ఇది ఒక సాధారణ మిస్సింగ్ కేసుగా కాకుండా, "మిషన్ రెస్క్యూ"గా మారింది. జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్ గారి దిశానిర్దేశంతో వెంటనే స్పెషల్ టీం రంగంలోకి దిగింది. సీఐ టంగుటూరి శ్రీను నాయకత్వంలో ఎస్సై కళ్యాణ్ కుమార్, పి.సి.లు చంద్రయ్య, కిరణ్ కుమార్, రామకృష్ణ ల బృందం ఒక్క క్షణం కూడా వృథా చేయకుండా ఆచూకీ కోసం పరిగెత్తింది. మొదట ఎలాంటి ఆధారాలు లేకపోయినా, గద్వాల్ బస్సు డ్రైవర్ చెప్పిన చిన్న లీడ్‌ను కూడా పెద్ద క్లూగా మలచడం --- అదే నిజమైన పోలీసింగ్. అక్కడి నుంచి మహానగరం హైదరాబాద్‌లో మొదలైన ఆపరేషన్ ఒక యుద్ధంలా మారింది. మొబైల్ ట్రేస్ లేదు... డిజిటల్ ఆధారాలు లేవు... ఎక్కడ ఉందో తెలియదు... అయినా వెనక్కి తగ్గని పోలీస్ బృందం ప్రతి వీధిని, ప్రతి బస్టాండ్‌ను, ప్రతి మూలను వెతికింది. నిద్ర లేకుండా, విశ్రాంతి లేకుండా, ఒక్క లక్ష్యం --- "బాలికను సురక్షితంగా కనుగొనాలి". హైదరాబాద్లో లోకల్ పోలీసుల సహకారంతో వందలాది సీసీ కెమెరాలను గంటల తరబడి పరిశీలిస్తూ, చిన్న చిన్న కదలికలను కూడా వదలకుండా విశ్లేషిస్తూ చివరకు గమ్యం చేరుకున్నారు. ఆచూకీ లేని ఆ బాలిక అఫ్జల్ గంజ్ బస్టాండ్ పరిసరాల్లో కనిపించగానే, పోలీస్ బృందం మెరుపువేగంతో స్పందించి అక్కడికి చేరుకుని బాలికను క్షేమంగా అదుపులోకి తీసుకుంది. ఈ విజయానికి కారణం టెక్నాలజీ కాదు... పోలీసుల అచంచల సంకల్పం. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,స్పెషల్ టీంను అభినందిస్తూ, వారి కృషి పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. మహానగరంలో కూడా తమ ప్రజలను కాపాడే శక్తి తమకు ఉందని వారు ఘనంగా నిరూపించారు. ఈ ఘటనతో గద్వాల్ పోలీసులపై,ప్రజల నమ్మకం మరింత బలపడింది,అని తెలిపారు.

## సుప్రీంకోర్టు తీర్పుతో దళిత క్రైస్తవులు అన్యాయం

### -క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాణిక్యాల శ్రీనివాస్...

పాల్గొన్న క్రైస్తవ హక్కుల రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అశోక్.. రమేష్ జాన్, దళిత సంఘ నేతలు ప్రభాకర్, దేవారం





, ఆర్మూర్ పట్టణ కేంద్రంలో **ఏప్రిల్ 15 నిజం న్యూస్:** ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు అందులో నాయకులు మాట్లాడుతూ.. దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీలుగా వర్తించరని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం దళితులకు అన్యాయం చేయడమేనని క్రైస్తవ హక్కుల రక్షణ సమితి అష్ట అధ్యక్షుడు డాక్టర్ అశోక్, క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మాణిక్యాల శ్రీనివాస్ చెప్పారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సి హోదా రద్దు చేయడం పై సుప్రీంకోర్టు పునఃసమీక్షించాలని కోరారు. మతం వేరు, కులం వేరు అని ఈ రెండింటిని వేరు..వేరుగా చూడాలన్నారు. క్రైస్తవ మతంలోకి మారితే దళితులకు ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టడం వర్తించదని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం వలన అణగారిన దళితులకు అన్యాయం జరిగినట్లని పేర్కొన్నారు. హిందువులలోని ఇతర కులస్తులు క్రైస్తవ మతంలోకి మారిన బీసీలుగానే పరిగణలోకి తీసుకుంటారని చెప్పారు. దళితులు మతం మారితేనే ఎస్సి హోదా పోతుందా అని వారు ప్రశ్నించారు.??? సుప్రీంకోర్టు తీర్పు మత స్వేచ్ఛను, ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని చెప్పారు. దళితులు కాకుండా ఇతరులు క్రైస్తవులుగా మారితే రిజర్వేషన్లు వర్తిస్తున్నాయని చెప్పారు. మతం, కులాలు వేరు కాబట్టి దళిత క్రైస్తవులకు ఎస్సీ చట్టాలను వర్తింపజేయాలన్నారు. సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు ఇచ్చిన తీర్పును తొలగించాలని ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి బి దేవరాం, ప్రజాస్వామ్య పరిరక్షణ కమిటీ మండల చైర్మన్ మూగ ప్రభాకర్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లను తొలగిస్తామనడం సమంజసం కాదన్నారు. అగ్రవర్ణాలకు సైతం రిజర్వేషన్లు అమలు చేస్తూ అణగారిన వారిని రిజర్వేషన్లు తొలగిస్తే సమిష్టిగా ఉండి ఉద్యమిస్తామన్నారు. దళిత క్రైస్తవులపై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం పునః సమీక్షించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆర్మూర్ క్రైస్తవ అసోసియేషన్ మండల అధ్యక్షులు జాన రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పాస్టర్ రాజ్ పాల్ దినకర్, పాస్టర్ ప్రకాష్, పాస్టర్ ఆగస్టిన్ పాల్గొన్నారు.

## చట్టసభల్లో మహిళా గళం పెరిగితే దేశానికే బలం

### మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు



**నిజం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15:** మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాధాన్యం కల్పించడం ద్వారా దేశం మరింత బలపడుతుందని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు పేర్కొన్నారు.పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు వ్యక్తిగత విభేదాలు పక్కన పెట్టి పూర్తి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.ఎన్డీఏ ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. మహిళల ఆర్థిక స్వాలంభన సాధనే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాబోయే మూడు రోజుల పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పెంపు వంటి కీలక అంశాలకు ఆమోదం తెలపాలని కోరారు.అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడంలో ఎన్డీఏ ప్రభుత్వం ముందంజలో ఉందని ఆయన తెలిపారు. మహిళలకు రాజ్యాధికారాన్ని కల్పించాలనే దృక్పథంతో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచే మహిళలకు అగ్ర తాంబూలం ఇచ్చి, వారి అభివృద్ధికి కృషి చేస్తోందని చెప్పారు.ఆపరేషన్ సింధూర్ వంటి కార్యక్రమాల ద్వారా మహిళల సత్తాను ప్రపంచానికి చాటిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనని యాగంటి పేర్కొన్నారు. నారీ శక్తిని ప్రోత్సహిస్తూ మహిళలకు మరింత అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ఇవ్వని 33 శాతం రిజర్వేషన్‌ను ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేయడం హర్షణీయమని ఆయన అభిప్రాయపడ్డారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ బిల్లును స్వాగతిస్తోందని తెలిపారు.విద్య, వైద్య, శాస్త్ర సాంకేతిక, వ్యవసాయం, క్రీడలు,యుద్ధ రంగాలలో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తూ తమ ప్రతిభను ఇప్పటికే నిరూపించుకున్నారని అన్నారు. మహిళా తల్లులు ప్రపంచవ్యాప్తంగా తమ సత్తాను చాటి గర్వంగా నిలుస్తున్నారని కొనియాడారు.అలాంటి మహిళలకు చట్టసభల్లో మాట్లాడే అవకాశాన్ని కల్పించడం ద్వారా వారి గళం దేశమంతటా వినిపించేలా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేయాలని యాగంటి కోరారు. అలాగే సీఎం చంద్రబాబు నాయకత్వంలో నియోజకవర్గాల పెంపు వంటి కీలక నిర్ణయం తీసుకోవడం గర్వకారణమని చెప్పారు. దీని ద్వారా రాష్ట్రంలో పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం మరింత బలోపేతంఅవుతాయనిఅభిప్రాయపడ్డారు.కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సమావేశాల్లో నియోజకవర్గాల పెంపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 16, 17, 18 తేదీలలో జరగనున్న పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆయన మరోసారి పిలుపునిచ్చారు. మహిళల రాజ్యాధికారమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని యాగంటి స్పష్టం చేశారు.

## ఇదీ సంగతి




**నిజం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 15:** వీడు మొనగాడు నికార్సయిన జర్నలిస్టు డాక్టర్ ప్రణబ్ రాయ్ ఒకప్పుడు ఎన్‌డిటివి (చీఋం) యజమాని స్వార్ధం కోసం మీడియా పెట్టలేదు ప్రభుత్వాలకు తాకట్టు పెట్టలేదు తాయిలాలకు లొంగలేదు పదవులకోసం ప్రాధేయపడలేదు నేతలతో అంటకాగలేదు పాలకులకు , రాజకీయ పార్టీలకు, రాజకీయ నేతలకు ఎన్నడూ చెయ్యిచాచలేదు.. ఎన్నడూ తలవంచలేదు అందుకే ఆయన నుంచి ఎన్‌డిటివి (చీఋం)ని లాగేసుకున్నారు ఇప్పటికీ ప్రజాక్షేత్రంలో పాత్రికేయుడిగా ఉన్నాడు డాక్టర్ ప్రణబ్ రాయ్ సాధారణ రిపోర్టర్‌గా వెస్ట్ బెంగాల్ ఎన్నికలను స్వయంగా కవర్ చేస్తున్నారుఇప్పుడు డీకోడర్ (ఐవఓశీసవతీ) అనే మీడియా సంస్థ, పూర్తి స్థాయిలో మీడియా టీం ఉంది. అయినప్పటికీ.. డాక్టర్ ప్రణబ్ రాయ్ విలేకరిగా క్షేత్రస్థాయిలో.. వీడు నిజమైన పాత్రికేయుడు వార్తలను రిపోర్ట్ చేయడానికి క్షేత్రమంతా పర్యటిస్తున్నాడు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టుల సంఘాల నాయకులారా. రాయ్ ఆదర్శంగా తీసుకొండి

## కమిటీ నిర్ణయం ..ప్రేమ జంటలకు పార్కుల్లో ప్రవేశం లేదు




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15:** కెపిహెచ్బి కాలనీ ధర్మారెడ్డి కాలనీలోని స్వామి వివేకానంద పార్కులోనికి వెళ్లేందుకు ప్రేమ జంటలకు ప్రవేశం లేదని బోర్డు పెట్టారు. కెపిహెచ్బి కాలనీలో రోజురోజుకు మితిమీరుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు భిన్నంగా యువతీ యువకుల విచ్చలవిడితనానికి కాలనీవాసులు తలలు పట్టుకుంటున్నారు. ప్రైవేటు హాస్టళ్లకు కేంద్రంగా మారిన కేపీహెచ్బీ కాలనీలో హాస్టల్ పరిసరాలు, పార్కులు, కాలనీ మధ్యలో, ఇండ్లు ముందు, అరుగులు ఎక్కడ చూసిన యువతి యువకులు గంటలుగా దర్శనమిస్తున్నారు. పార్కులలో ప్రవేశించిన యువతి యువకులు చేస్తున్న వికృత చేష్టలతో విసిగిపోయిన కెపిహెచ్బి కాలనీ ధర్మారెడ్డి కాలనీ పేజ్ వన్, స్వామి వివేకానంద పార్క్ నిర్వాహకులు ఏకంగా పార్టు గేటులకు ప్రేమ జంటలకు పార్కుల్లో ప్రవేశం లేదు అంటూ బోర్డును ఏర్పాటు చేశారు ఇది ఇలా ఉండగా కెపిహెచ్బి ధనలక్ష్మి సెంటర్లోని నేతాజీ పార్కులోను నో హగ్స్, నో కిస్సెస్ అంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. కాలనీ కమిటీ సభ్యులు, రోజు రోజుకు కెపిహెచ్బి కాలనీలో మితిమీరిపోతున్న యువతి యువకుల హల్ చల్ తో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## కెపిహెచ్బి కాలనీలో తల్లి కూతుర్లు అదృశ్యం





**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15:** కుటుంబంలో జరిగిన గొడవ కారణంగా ఓ గృహిణి తన ఆరు సంవత్సరాల కూతురుతో ఇల్లు వదిలి వెళ్ళిపోయిన ఘటన కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేపీహెచ్బీ కాలనీ రోడ్ నెంబర్ వన్ ఎంఐజి 29 లోని అపార్ట్మెంట్ లో వాచ్మెన్ గా పనిచేస్తున్న బెగరి శేఖర్ తన భార్య బెగరి అరుణ 26, కూతురు రిత్విక (6) తో కలసి నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి శేఖర్, అరుణాల మధ్య గొడవ జరగడంతో అరుణ తన కూతురు రిత్వికతో కలసి ఇల్లు వదిలి వెళ్ళింది. రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో శేఖర్ చుట్టుపక్కల, బంధువుల వద్ద గాలించాడు. అరుణ ఫోన్ కలవకపోవడం, ఆచూకీ తెలియకపోవడంతో బుధవారం కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని తల్లి కూతుర్ల కోసం గాలిస్తున్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతు



**నిజం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 15:** డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాదికి అన్యాయం జరిగేలా ఉంటే ఒప్పుకునే ప్రసక్తే లేదు కేటీఆర్, హరీష్ రావులతో భేటీలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెల్లడి తొలిసారి అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో తీర్మానించామని గుర్తుచేసిన కేసీఆర్, ఆ బిల్లుకు రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు తెలపనున్నట్లు వెల్లడి డీలిమిటేషన్ బిల్లులో పొందుపరిచిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాకే పార్టీ ఒక నిర్ణయానికి వస్తుందన్న కేసీఆర్ ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాదికి 24% ఎంపీ సీట్లు ఉన్నాయని, అంతకంటే తగ్గకుండా 50% పెంచాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని కేసీఆర్ అభిప్రాయం డీలిమిటేషన్ బిల్లు సమగ్రంగా పరిశీలించే వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని ఆదేశాలు ఇదే క్రమంలో 20న జగిత్యాల సభ, 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురించి చర్చించిన కేసీఆర్

# డెకాయిట్ మృణాల్.. నాగ్ అశ్విన్ సలహా వెనుక రీజనేంటి?



టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్, బీటౌన్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ మధ్య ఉన్న అనుబంధం స్పెషల్ అనే చెప్పాలి. సీతారామం సినిమా ద్వారా ఆ ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడగా.. నాగవంశీ హోం బ్యాన్ వైజయంతీ మూవీస్ బ్యానర్ పై వచ్చిన ఆ చిత్రంతోనే మృణాల్ తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు. అప్పటి నుంచి నాగ్ అశ్విన్ ఆమె టాలెంట్ ను దగ్గరగా గమనిస్తూ వస్తున్నారు. అంతే కాదు తన మూవీ కల్కి 2898 ఏడీ మూవీలో గెస్ట్ రోల్ ఇచ్చారు. అయితే ఇటీవల విడుదలై మంచి విజయాన్ని సాధించిన డెకాయిట్ సినిమా సక్సెస్ మీట్ లో నాగ్, మృణాల్ అనుబంధం మరోసారి వెలుగులోకి వచ్చింది. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగ్ అశ్విన్, మృణాల్ నటనపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆమెను సాధారణ నటిగా కాకుండా, లెజెండరీ స్థాయి నటీమణులతో పోల్చారు. "మృణాల్ అద్భుతమైన నటి. ఆమెలో ఒక ప్రత్యేకమైన గ్రేస్ ఉంది. గతంలో ప్రేక్షకులను అలరించిన స్మితా పాటిల్, మధుబాల లాంటి నటీమణుల తరహా లక్షణాలు ఆమెలో కనిపిస్తున్నాయి. అలాంటి నటీమణులు చాలా అరుదుగా ఉంటారు" అంటూ నాగ్ అశ్విన్ కొనియాడారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్.. సోషల్ మీడియాతోపాటు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. అయితే కేవలం ప్రశంసలతోనే ఆగకుండా మృణాల్ కెరీర్ పై ఒక విలువైన సలహా కూడా ఇచ్చారు. "నువ్వు చాలా గొప్ప స్థాయి ఉన్న నటివి. కాబట్టి చిన్న చిన్న పాత్రలు లేదా ప్రాధాన్యత లేని క్యారెక్టర్లు చేసి నీ స్థాయిని తగ్గించుకోవద్దు. ఎప్పటికీ గుర్తుండిపోయే గొప్ప పాత్రలను మాత్రమే ఎంచుకోవాలి" అని సూచించారు. ఒక స్టార్ డైరెక్టర్ ఈ విధంగా ఓ హీరోయిన్ భవిష్యత్తుపై శ్రద్ధ చూపడం విశేషం. ప్రస్తుతం మృణాల్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. సీతారామం తర్వాత కథల ఎంపికలో ఆమె జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. హాయ్ నాన్న వంటి సినిమాలతో కూడా ఆమె తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నారు. తాజాగా డెకాయిట్ చిత్రంలో అడివి శేష్ సరసన నటించి మరో విజయాన్ని అందుకున్నారు. మృణాల్ భవిష్యత్తులో మరిన్ని మంచి పాత్రలను ఎంచుకుంటే, ఆమె కెరీర్ మరో స్థాయికి చేరుతుందని చెప్పాలి. అయితే నాగ్ అశ్విన్– మృణాల్ ఠాకూర్ అనుబంధం నుంచి వచ్చిన ఆ సజెషన్.. ఆమె కెరీర్ కు కొత్త దిశను చూపించనుందనే చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా కొనసాగుతోంది. అదే సమయంలో టాలీవుడ్ లోకి వచ్చి నుంచి మృణాల్ ఠాకూర్ టాలెంట్ ను గమనిస్తున్నారు కాబట్టే.. అంత మంచిగా కేర్ తీసుకుని నాగ్ అశ్విన్ సలహా ఇచ్చినట్లు ఉన్నారని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు.

# సింగిల్ లైఫ్ పై ఎనర్జిటిక్ స్టార్ రామ్ ఏమంటున్నాడంటే?



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని వ్యక్తిగత జీవితం, పెళ్లి , సింగిల్ లైఫ్‌పై తాజాగా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. గత కొంతకాలంగా రామ్ పెళ్లి పై సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వస్తోన్న నేపథ్యంలో తాజాగా మనసులో మాటను బయటపెట్టారు. బలవంతంగా బంధాల్లోకి వెళ్లడం కంటే? మనసుకు నచ్చిన వ్యక్తి దొరికినప్పుడే ఆ నిర్ణయం తీసుకోవడం ఉత్తమమని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం తాను సింగిల్ గా ఉండటాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నట్లు తెలిపాడు. రామ్ దృష్టిలో ఒంటరితనం అంటే అది కేవలం ఏకాంతం మాత్రమే కాదు. ఒక రకమైన మానసిక ప్రశాంతత. నిరంతరం షూటింగ్‌లు, ప్రయాణాలు , గ్లామర్ ప్రపంచంలో బిజీగా ఉండే రామ్ తన కోసం తాను కేటాయించుకునే సమయం చాలా అవసరమని భావిస్తానన్నాడు. సింగిల్ లైఫ్ తనను తాను విశ్లేషించుకోవడానికి, కొత్త విషయాలను నేర్చుకోవడానికి , ఒత్తిడి లేని జీవితాన్ని గడపడానికి తోడ్పడుతోందన్నాడు. ఒంటరిగా ఉండటంలో ఉన్న సౌకర్యాన్ని గొప్ప వరంగా భావిస్తున్నాన్నాడు. అలాగని రామ్ పెళ్లికి లేదా బంధాలకు వ్యతిరేకం మాత్రం కాదు. కేవలం సమాజం కోసమో లేదా వయసు పెరిగిపోతుందన్న భయంతోనో పెళ్లి చేసుకోవడం ఆయనకు ఇష్టం లేదు. ఎప్పుడైతే తన ఆలోచనలకు, తన వ్యక్తిత్వానికి సరిపోయే సరైన అమ్మాయి దొరుకుతుందో? అప్పుడు ఖచ్చితంగా పెళ్లి చేసుకుంటానని భరోసా ఇచ్చాడు. ఆ బంధం అనేది సహజంగా , ఇష్టపూర్వకంగా ఏర్పడాలి తప్ప ఎవరి ఒత్తిడితోనో జరగకూడదన్నది రామ్ సిద్ధాంతంగా తెలుస్తోంది. ప్రస్తుతం రామ్ దృష్టంతా వృత్తిపరమైన విజయాలపైనే ఉందని రామ్ పేర్కొన్నారు. సినిమాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించడం, ప్రేక్షకులను అలరించడం తన మొదటి ప్రాధాన్యతని, వ్యక్తిగత విషయాల గురించి అతిగా ఆలోచించడం చెందడం లేదని వివరించాడు. సరైన వ్యక్తి తన జీవితంలోకి ప్రవేశించినప్పుడు ఆ విషయాన్ని తానే స్వయంగా అభిమానులతో పంచుకుంటానని, అంత వరకు సింగిల్ లైఫ్ ప్రయాణాన్ని సంతోషంగా కొనసాగిస్తానని నవ్వుతూ చెప్పాడు. రామ్ పోతినేని మాటలు నేటి తరం యువతలో సెల్ఫ్-లవ్, క్లారిటీ పట్ల ఉన్న ప్రాముఖ్యతను గుర్తు చేస్తున్నాయి. ఒంటరిగా ఉన్నా సంతోషంగా ఉండటం సాధ్యమేనని, సరైన సమయం వచ్చినప్పుడు బంధాలు వాటంతట అవే కుదురుతాయని చాటి చెప్పాడు. స్పష్టమైన ఆలోచనా ధోరణి రామ్ వ్యక్తిత్వంలోని పరిణితిని తెలియజేస్తోంది. రామ్ గత ఏడాది ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ సినిమాకు మంచి రివ్యూలు వచ్చాయి. విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కానీ అనుకున్న స్థాయిలో సినిమాకు ప్రేక్షకుల నుంచి ఆదరణ దక్కలేదు. దీంతో కమర్శియల్ సక్సస్ కు సినిమా దూరమైంది. ప్రస్తుతం కొత్త ప్రాజెక్ట్ పనుల్లో బిజీగా ఉన్నాడు.

# సుప్రియ గురించి శేష్ మనసులో మాట!

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన 'డెకాయిట్' చిత్రం బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది.



తాజాగా జరిగిన సక్సెస్ మీట్‌లో చిత్ర యూనిట్ తమ ఆనందాన్ని పంచుకుంది. ముఖ్య అతిథిగా వచ్చిన అల్లు అరవింద్ తనదైన శైలిలో సరదా వ్యాఖ్యలు చేయగా, అడివి శేష్ నిర్మాత సుప్రియ యార్లగడ్డపై ప్రశంసల వర్షం కురిపించారు. కలెక్షన్ల పరంగా దూసుకుపోతున్న ఈ సినిమా సక్సెస్ మీట్ విశేషాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సుప్రియ గురించి శేష్ ఎమోషనల్ స్పీచ్ సక్సెస్ మీట్‌లో హీరో అడివి శేష్ నిర్మాత సుప్రియ యార్లగడ్డ గురించి చాలా గొప్పగా మాట్లాడారు. "ఈ సినిమా ఈ స్థాయిలో వచ్చిందంటే దానికి కారణం సుప్రియ గారే. ఆమె లేకపోతే డెకాయిట్ ఇంత క్వాలిటీగా వచ్చేది కాదు" అని కొనియాడారు. వేదికపై పెద్ద పెద్ద నిర్మాతలు ఉన్నప్పటికీ, వారందరి ముందు గర్వంగా చెబుతున్నాను.. తాను చూసిన వారిలో సుప్రియే 'బెస్ట్ ప్రొడ్యూసర్' అని శేష్ ఓపెన్‌గా పొగిడేశారు. "సుప్రి.. ఈ సినిమాకు ఎంత ముఖ్యమో, నాకూ అంతే ముఖ్యం" అని ఆయన అన్న మాటలకు సుప్రియ ఎమోషనల్ అయ్యారు. అల్లు అరవింద్ సరదా వ్యాఖ్యలు.. మృణాల్ సిగ్గులు: ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన అల్లు అరవింద్ తన ప్రసంగంతో నవ్వులు పూయించారు. హీరోయిన్ మృణాల్ ఠాకూర్ నటనను మెచ్చుకుంటూనే ఒక ఆసక్తికరమైన కామెంట్ చేశారు. "గతంలో లావణ్య త్రిపాఠిని దీవించాను, ఆమె వరుణ్ తేజ్‌ను పెళ్లి చేసుకుని ఇక్కడే సెటిల్ అయిపోయింది. ఇప్పుడు మృణాల్ కూడా మన తెలుగు అబ్బాయినే పెళ్లి చేసుకుని ఇక్కడే ఉండిపోవాలని కోరుకుంటున్నాను" అని అనడంతో మృణాల్ తెగ సిగ్గుపడిపోయింది. డెకాయిట్ ఒక అద్భుతమైన టీమ్ వర్క్ అని అరవింద్ ప్రశంసించారు. బాక్సాఫీస్ వద్ద 'డెకాయిట్' జోరు: ప్రారంభంలో మిక్స్‌డ్ టాక్ వచ్చినప్పటికీ, వసూళ్ల పరంగా డెకాయిట్ అదరగొడుతోంది. కేవలం రెండు రోజుల్లోనే దాదాపు 25 నుంచి 30 కోట్ల రూపాయల గ్రాస్ రాబట్టినట్లు సమాచారం. ఈ వీకెండ్ రేసులో డెకాయిట్ సినిమానే ముందు వరుసలో నిలిచింది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అయింది. షానీల్ డియో దర్శకత్వ ప్రతిభ, శేష్–మృణాల్ కెమిస్ట్రీ ఈ సినిమా విజయానికి ప్రధాన కారణాలని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. విజయం: మొత్తానికి 'డెకాయిట్' సక్సెస్ మీట్ అంతా చాలా పాజిటివ్ వైబ్‌తో సాగింది. నిర్మాత సుప్రియ మాట్లాడుతూ.. ఇది కేవలం సినిమా మాత్రమే కాదని, స్వచ్ఛమైన ప్రేమకు ఒక ఎక్స్‌ప్రెషన్ అని తెలిపారు. బన్నీ వాసు, స్వప్న దత్, నందినీ రెడ్డి వంటి ప్రముఖులు కూడా పాల్గొని టీమ్‌ను అభినందించారు. ఒకవైపు మంచి వసూళ్లు, మరోవైపు ఇండస్ట్రీ పెద్దల ప్రశంసలతో డెకాయిట్ టీమ్ ఫుల్ ఖుషీగా ఉంది. ఈ సక్సెస్ జోష్ చూస్తుంటే రాబోయే రోజుల్లో ఈ సినిమా మరిన్ని రికార్డులు క్రియేట్ చేసేలా కనిపిస్తోంది.


# పెద్ది లుక్కుతో చరణ్ స్టైలిష్ స్వాగ్!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం 'పెద్ది' సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కోసం చరణ్ తన రూపాన్ని పూర్తిగా మార్చేశారు. పొడవాటి జుట్టు, గుబురు గడ్డంతో పక్కా మాస్ అవతారంలో కనిపిస్తున్న చరణ్, తాజాగా ఒక ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజీపై మెరిశారు. ఎస్క్వైర్ ఇండియా ఏప్రిల్ 2026 ఎడిషన్ కోసం ఆయన చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కవర్ పేజీపై చరణ్ కనిపిస్తున్న తీరు చూస్తుంటే ఆయన గ్లోబల్ స్టార్ ఇమేజ్‌కు ఇది పర్ఫెక్ట్ లుక్ అనిపిస్తోంది. ఈ ఫోటోలో చరణ్ స్టైలింగ్ చాలా డిఫరెంట్ గా ఉంది. డార్క్ బ్లూ కలర్ సూట్ ధరించి, కళ్ళజోడు పెట్టుకుని చాలా ఇంటెన్స్ గా కనిపిస్తున్నారు. 'పెద్ది' సినిమాలోని రగ్గడ్ లుక్ కు, ఈ అల్ట్రా మోడరన్ స్టైలిష్ లుక్ తోడవ్వడంతో అభిమానులు థ్రిల్ అవుతున్నారు. ఒక పక్కా లోకల్ మాస్ కథలో నటిస్తూనే, ఇలాంటి ఇంటర్నేషనల్ మ్యాగజైన్స్ పై తన మార్క్ చూపిస్తున్నారు. ఫోటో బ్యాక్‌గ్రౌండ్‌లో చైనీస్ అక్షరాలతో ఉన్న బోర్డులు కనిపిస్తుండటం చూస్తుంటే, ఇది ఏదైనా ఫారిన్ లొకేషన్‌లో లేదా ఒక ప్రత్యేకమైన సెట్‌లో తీసినట్లు అర్థమవుతోంది. అయితే ఈ ఫోటోలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మరో విషయం చరణ్ చేతిలో ఉన్న ఒక చిన్న కుక్క పిల్ల. రామ్ చరణ్‌కు తన పెంపుడు కుక్క 'రైమ్' అంటే ఎంత ప్రాణమో అందరికీ తెలిసిందే. ఆయన ఎక్కడికి వెళ్లినా రైమ్ తోడుగా ఉంటుంది. కానీ ఈ ఫోటోలో ఉన్న కుక్క పిల్ల నల్లటి రంగులో ఉండటంతో, ఇది రైమేనా లేక కొత్తగా తీసుకున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నలుపు రంగులో ఉన్న ఆ డాగ్ ను చరణ్ చాలా ప్రేమగా పట్టుకుని ఉండటం ఈ ఫోటోకు ఒక కొత్త ఫీల్ తీసుకొచ్చింది. చరణ్ తన కెరీర్ లో ఎప్పుడూ లేనంతగా ఈ 'పెద్ది' సినిమా కోసం ఫిజికల్ గా చాలా కష్టపడుతున్నారు. సినిమా షూటింగ్ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. జూన్ నెలలో విడుదల చేసేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ గ్యాప్ లో చరణ్ ఇలాంటి ఫోటోషూట్లతో వార్తల్లో నిలుస్తూ సినిమాపై హైప్ పెంచుతున్నారు. ఈ మ్యాగజైన్ షూట్ కోసం ఉపయోగించిన కలర్ ప్యాలెట్ లైటింగ్ చరణ్ లుక్ ను మరింత ఎలివేట్ చేశాయి. చేతిలో ఒక చిన్న పూల బొకే పట్టుకుని, స్టైలిష్ గా నడుస్తూ వస్తున్న స్టిల్ ఇప్పుడు మెగా ఫ్యాన్స్ కు ఫుల్ మీల్స్ లాంటిది. ఒకవైపు 'పెద్ది' లోని ఊర మాస్ గెటప్, మరోవైపు ఈ క్లాస్ అండ్ స్టైలిష్ గెటప్.. చరణ్ లోని వర్సటాలిటీని చాటిచెబుతున్నాయి. ఈ ఫోటో చూసిన వాళ్లంతా చరణ్ లోని ఇంటెన్సిటీని మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నారు. ముఖ్యంగా ఆయన జుట్టు గడ్డం స్టైలింగ్ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది.

# ఫస్ట్ ఇండియన్ స్టార్... ప్రభాస్ హీరోయిన్‌కి రేర్ రికార్డ్

స్టార్స్ నుంచి చిన్న సెలబ్రిటీల వరకు ఈ మధ్య కాలంలో అందరూ ఏదో ఒక బ్రాండ్‌కు అంబాసిడర్‌గా వ్యవహరించడం మనం చూస్తూ ఉంటాం. కొన్ని బ్రాండ్స్‌కి అంబాడిసర్‌గా వ్యవహరించాలని కొందరు స్టార్స్ కోరుకుంటారు. ఆ బ్రాండ్స్‌కి అంబాసిడర్‌గా వ్యవహరిస్తే తమకు మరింత గుర్తింపు, గౌరవం లభిస్తుంది అనుకునే వారు కూడా చాలా మంది ఉంటారు. అలా హాలీవుడ్ నుంచి అన్ని వుడ్స్ ముద్దుగుమ్మలు కోరుకునేది విక్టోరియాస్ సీక్రెట్ బ్రాండ్. ఈ కంపెనీ ఇన్నర్స్, నైట్ వేర్‌తో పాటు బ్యూటీ ప్రొడక్ట్స్‌ను సెల్ చేస్తూ ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ బ్రాండ్‌కి మార్కెట్ ఉంది. అందుకే ఈ కంపెనీ బ్రాండ్ అంబాసిడర్‌గా చేస్తే ప్రపంచం మొత్తం చూస్తుంది. అందుకే ఈ కంపెనీ కోసం బ్రాండింగ్ చేయాలని ఎంతో మంది కోరుకుంటూ ఉంటారు. ఇండియన్ స్టార్స్‌కి ఈ అవకాశం ఇప్పటి వరకు రాలేదు. విక్టోరియా సీక్రెట్ బ్రాండ్ అంబాసిడర్‌గా... ఎట్టకేలకు విక్టోరియా సీక్రెట్ బ్రాండ్‌కి ఇండియన్ స్టార్ సెలబ్రిటీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక అయ్యింది. బాలీవుడ్ నుంచి ప్రియాంక చోప్రా, దీపికా పదుకునే, ఆలియా భట్ వంటి ఎంతో మంది సీనియర్ అండ్ స్టార్ బ్యూటీస్ ఉన్నప్పటికీ ఇప్పుడిప్పుడే కెరీర్ ను ఆరంభిస్తున్న హాట్ బ్యూటీ త్రిప్తి డిమ్రికి ఆ ఛాన్స్ దక్కింది. గతంలో ఒకరు ఇద్దరు హీరోయిన్స్ ఇన్నర్స్ బ్రాండ్‌కి అంబాసిడర్‌గా వ్యవహరించేందుకు ఆసక్తి చూపించలేదనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఆ తర్వాత హీరోయిన్స్ చాలా మంది ఆ బ్రాండ్‌కి అంబాసిడర్‌గా వ్యవహరించాలని కోరుకున్నారు. కానీ ఏ ఒక్కరికి ఆ ఛాన్స్ రాలేదు. కానీ అనూహ్యంగా త్రిప్తి డిమ్రికి ఆ ఛాన్స్ రావడం ప్రతి ఒక్క బాలీవుడ్ సెలెబ్రిటీని ఆశ్చర్యంలో ముంచింది అంటూ ఒక మీడియా సంస్థ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగింది. యానిమల్ సినిమాతో త్రిప్తి డిమ్రి... ఇండస్ట్రీలో ఈ అమ్మడు అడుగు పెట్టి చాలా ఏళ్లు అయింది. కానీ యానిమల్ సినిమాలో కనిపించే వరకు ఈమెను జనాలు గుర్తించలేదు. సందీప్ వంగ తన యానిమల్ సినిమాతో ఈమెకు లైఫ్ ఇచ్చాడు. ఆ సినిమాలో హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్నతో పోల్చితే ఈమెకే ఎక్కువ గుర్తింపు దక్కింది. ఆ గుర్తింపుతోనే ఏడాదిలోనే ఏకంగా అరడజను సినిమాలు చేసింది. ఇప్పుడు మళ్లీ సందీప్ వంగ దర్శకత్వంలోనే సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ప్రభాస్ హీరోగా సందీప్ వంగ దర్శకత్వంలో రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో త్రిప్తి డిమ్రిని హీరోయిన్‌గా ఎంపిక చేశారు. అంతకు ముందు ఈ సినిమా కోసం హీరోయిన్‌గా దీపికా పదుకునేను ఎంపిక చేయడం జరిగింది. కానీ కొన్ని కారణాల వల్ల ఆ స్థానంలో త్రిప్తి డిమ్రి వచ్చి చేరింది. స్పిరిట్ సినిమాతో త్రిప్తి పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా మారబోతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సందీప్ వంగ, ప్రభాస్ మూవీ స్పిరిట్‌లో... విక్టోరియాస్ సీక్రెట్ బ్రాండ్‌కు మొట్టమొదటి భారతీయ బ్రాండ్ అంబాసిడర్‌గా తృప్తి డిమ్రి ఎంపిక కావడంతో జాతీయ స్థాయిలో ఈమె గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. అంతే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా ఎవరు ఈ త్రిప్తి డిమ్రి అంటూ ఆన్ లైన్‌లో సెర్చ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మోడలింగ్‌తో కెరీర్‌ను ఆరంభించిన త్రిప్తి డిమ్రి 2017లో 'పోస్టర్ బాయ్స్' చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఆ సినిమా పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఆ తర్వాత కూడా కొన్ని సినిమాలు, సిరీస్‌లు చేసింది. యానిమల్ సినిమాలో ఎంపిక కావడంతో ఈమె లైఫ్ మారిపోయింది. యానిమల్ లో ఈమె కనబర్చిన నటన, కనిపించిన తీరు కారణంగానే ఇప్పుడు ఈ అతి పెద్ద బ్రాండ్‌కి అంబాసిడర్‌గా ఎంపిక అయ్యిందని అంటున్నారు. ప్రభాస్‌తో కలిసి నటించే అవకాశం రావడంతో పాటు, అదే సమయంలో విక్టోరియాస్ సీక్రెట్ బ్రాండ్‌కి అంబాసిడర్‌గా వ్యవహరించే అవకాశం రావడంతో డబుల్ ధమాకా అన్నట్లు ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.







# జన నాయగన్ పైరసీ.. పలువురు అరెస్ట్!

దళపతి విజయ్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'జన నాయగన్' విడుదలకు ముందే పెను సవాళ్లను ఎదుర్కొంటోంది. సెన్సార్ ఇబ్బందులు, ఎలక్షన్ల వల్ల వాయిదా పడుతున్న ఈ సినిమాకు ఇప్పుడు పైరసీ సెగ తగిలింది. ఏకంగా సినిమా మొత్తం ఆన్‌లైన్‌లో లీక్ అవ్వడం చిత్ర యూనిట్‌ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై మేకర్స్ వెంటనే స్పందించి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అరెస్ట్ చేయడంతో ఈ అంశం ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. లీకేజీ కలకలం.. రంగంలోకి దిగిన పోలీసులు: హెచ్ వినోత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'జన నాయగన్' సినిమా ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం కావడంతో కెవిఎన్ ప్రొడక్షన్స్ సంస్థ వెంటనే అలర్ట్ అయింది. లీక్‌ల వెనుక ఉన్న వారిని పట్టుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, తమిళనాడు పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఈ క్రమంలో ఇప్పటివరకు ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. సినిమా క్లిప్పింగులు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న హ్యాండిల్స్‌ను గుర్తించి, వాటిని బ్లాక్ చేసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. వరుస కష్టాల్లో 'జన నాయగన్' టీమ్: నిజానికి ఈ సినిమాకు మొదటి నుంచీ అన్నీ అడ్డంకులే ఎదురవుతున్నాయి. ఒకవైపు సెన్సార్ బోర్డు నుంచి వస్తున్న అభ్యంతరాలు, మరోవైపు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల హడావుడి వల్ల సినిమా విడుదల వాయిదా పడుతూ వస్తోంది. సరైన సమయం కోసం వేచి చూస్తున్న తరుణంలో, ఇలా సినిమా మొత్తం లీక్ అవ్వడం నిర్మాతలకు కోలుకోలేని దెబ్బ. ఇక ఏళ్ల కష్టాన్ని ఎవరో కొందరు దుండగులు ఇలా నీరుగార్చడంపై సినీ వర్గాలు మండిపడుతున్నాయి. అండగా నిలిచిన దళపతి విజయ్: ఈ కష్ట కాలంలో విజయ్ తన నిర్మాతకు పూర్తి భరోసా ఇచ్చారు. "నేను మీకు అండగా ఉంటాను, అధైర్యపడకండి" అని నిర్మాతను ఓదార్చారు. కేవలం మాటలతోనే కాకుండా, నిర్మాతకు కలిగిన నష్టాన్ని పూడ్చేందుకు తన రెమ్యూనరేషన్‌లో కొంత భాగాన్ని వెనక్కి ఇచ్చేందుకు విజయ్ సిద్ధంగా ఉన్నారని కోలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. తన సినిమా కోసం ప్రాణం పెట్టే విజయ్, ఇలాంటి సంక్షోభ సమయంలో తీసుకున్న నిర్ణయం అందరినీ ఆకట్టుకుంటోంది. పైరసీకి వ్యతిరేకంగా పోరాటం: సినిమా లీక్ అయినప్పటికీ, చిత్ర యూనిట్ మాత్రం ధైర్యం కోల్పోకుండా ఆ లింకులను తొలగించే ప్రయత్నం చేస్తోంది. ఎలక్షన్లు ముగియగానే సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. పైరసీ వల్ల థియేటర్ ఎక్స్ పీరియన్స్ దెబ్బతినకుండా ఉండేందుకు అభిమానులు కూడా సహకరించాలని కోరుతున్నారు. ఈ కేసులో అసలు సూత్రధారులు ఎవరో తెలిస్తే పైరసీ మాఫియా గుట్టు రట్టయ్యే అవకాశం ఉంది. ఏదేమైనా 'జన నాయగన్' ఈ గండం నుంచి గట్టెక్కి బ్లాక్ బస్టర్ హిట్ అవ్వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

